జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 13-4-2025 పేజీలు : 7



బిజెపి ప్రజల గుండెల్లో
## సుస్థిరస్థానం

- దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిన బిజెపి....
- కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంది.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

7 లో..

### అపర అయోధ్యలో అట్ట హాసంగా
# సూర్యరథోత్సవం జాతర

- వైభవంగా ఆలయం చుట్టు తిరిగిన బండ్లు
- ఏనుగు బండ్ల రాకతో సందడిగా ఇల్లందకుంట జాతర
- తిలకించేందుకు తరలివచ్చిన వేలాది మంది భక్తులు
- గండ దీపాలు ఎత్తిన మహిళలు
- ప్రత్యేక మొక్కులు తీర్చుకున్న సిరిసేడు, మర్రివానిపల్లి, భోగంపాడు గ్రామ భక్తులు
- అలరించిన డప్పు కళాకారుల విన్యాసాలు
- విద్యుత్ కాంతులతో ధగధగలాడిన ఆలయం





ఇల్లందకుంట, ఏప్రిల్12( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపర అయోధ్య శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టమైన బండ్ల జాతర శనివారం రాత్రి అట్టహాసంగా మొదలైనవి... ఆనవాయితీ ప్రకారం సీతారామచంద్రస్వామి దేవస్థానానికి దగ్గరలో ఉన్నటువంటి వివిధ వందలాది గ్రామాల నుండి వారి యొక్క ఎడ్లబండ్లను, ట్రాక్టర్,ట్రాలీ,కార్లను సర్వాంగ సుందరంగా అలంకరించుకుని ఆలయం చుట్టు 5 ప్రదక్షిణలు చేపించి స్వామి వారిని కుటుంబ సభ్యులతో భక్తులు దర్శించుకొని వెళ్తారు..ఎడ్ల బండ్లకు రంగురంగుల చీరలతో అలంకరించిన బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయం విద్యుత్ కాంతులతో దగదగలాడింది.

**అశ్వవాహనం పై సీతారాముల శోభాయాత్ర :** ఇల్లందకుంట గ్రామం నుండి సీతారామ చంద్రస్వామి దేవాలయం వరకు అశ్వవాహనం పై శ్రీ సీతారాములు, లక్ష్మణుడు, ఆంజనేయుని వేషాలతో చిన్నారులు అలరిస్తూ శోభాయాత్రగా రంగురంగు లైట్లతో, మహిళల కోలాటం ఆటలతో,డిజే పాటలతో ,డప్పు చప్పులతో గ్రామ ప్రజలను, జాతరకు వచ్చిన భక్తులను కనువిందు చేశారు..

**ఏనుగు బండ్లు, గండ దీపాలు ప్రత్యేక ఆకర్షణ :** ఇల్లందకుంట మండలంలోని మర్రివానపల్లి, బోగంపాడు, సిరిసేడు గ్రామాల నుండి భక్తులు వారి కోరిన కోరికలు తీర్చిన కొంగుబంగారమైన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామికి ఆనవాయితీగా ఎడ్ల బండ్లపై, ట్రాక్టర్ లపై ఏనుగు బొమ్మలను తయారు చేసి సీతారాముల చిత్ర పటాలను బిగించి వాటికి రంగు రంగుల లైట్స్,డిజే బాక్సులు ఏర్పాటు చేసుకొని డబ్బు చప్పుళ్లతో రాత్రి 7గంటల నుండి రాత్రి 12గంటల వరకు ఇల్లందకుంట జాతరకు ఊరేగింపుగా వెళ్లి సీతారామచంద్రస్వామి దేవస్థానం చుట్టూ ఐదు ప్రదక్షిణలు ఏనుగు బండ్లు తిరిగి బండ్లను విడిచి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు... పెద్ద ఎత్తున వేల సంఖ్యలో మహిళలు ఆనవాయితీగా గండ దీపాలను తలపై ఎత్తుకొని చుట్టుపక్కల గ్రామాల నుండి ఆలయం వద్దకు కాలినడకన వచ్చి ఆలయంలో స్వామివారికి గండ దీపాలు సమర్పించారు..

మిగతా 7లో...

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

7 లో..



- పంటకాలం పూర్తయ్యే వరకు సాగునీరు అందించాం
- తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు
- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## ఘనంగా దేవి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయం
- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు

3



## చిన్న హనుమాన్ జయంతికి జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలోఅన్న ప్రసాద వితరణ



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి):** మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం చిన్న హనుమాన్ జయంతి పురస్కరించుకొని చేపడుతున్న హనుమాన్ స్వాముల బిక్ష మూడవ రోజుకు చేరింది.కొత్తపల్లి లోని జయపాల్ రెడ్డి ఫామ్ హౌజ్ లో అన్నమనేని రాంప్రసాద్ అన్నదాతగా వ్యవహరించగా. పలువురు ఆంజనేయ స్వామి దీక్షపరులు,ఆంజనేయ భక్తులు హాజరయ్యారు. అనంతరం హనుమాన్ చాలీసా, పారాయణం పటించారు. దాదాపు 300 మంది ఆంజనేయ స్వాములకు గురుస్వామి డి సంపత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని అందజేశారు. పది మంది మహిళా సేవకులు హాజరై... సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ డి సంపత్ తోపాటు హనుమాన్ క్షాపరులు గొల్ల రవిస్వామి, గడప నాగరాజుగురుస్వామి, శ్రావణ్, శ్రీను పటేల్, విజయ్, రాఖీ స్వామి, కొమురయ్య,మల్లేషం, శివ, కుమార్, మల్లేషం చారి, ఆంజనేయ స్వాములు, మహిళా సేవకులు, తదితరులు పాల్గొన్నారు.లొకేషన్ %-% కొత్తపల్లి మూడవరోజు కొనసాగిన హనుమాన్ దీక్షాపరుల బిక్ష డి సంపత్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం

## అల్ఫోర్స్ టైనీ టాట్స్ లో ఘనంగా యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నాణ్యత విద్యను అందించాలని,వారికి అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సాహం అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి గ్రాడ్యుయేషన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యత విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందని, విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటీ పరీక్షలలో అగ్రగామిగా ఉంటారని చెప్పారు.తల్లిదండ్రులు సైతం పిల్లలకు నాణ్యతమైన విద్యతో పాటు ప్రోత్సాహంతో అందిస్తూ పలు విషయాల పట్ల సమగ్రంగా అవగాహన పెంపొందించాలని సూచించారు.పాఠశాల విద్యా ప్రణాళికలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేయడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ చాలా చక్కటి వినూత్నంగా కార్యక్రమాన్ని చేపడుతున్న నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నాటికలు' నృత్యాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యారులకు జోనల్ స్థాయి అంతర్జాతీయ సాంఘిక శాస్త్ర ఒలంపియాడ్ లో బంగారు పతకాలు



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి):** సాంఘీక శాస్త్రం ద్వారా విద్యార్థులకు సామాజిక అవగాహన పెరుగుతుందని ముఖ్యంగా సమాజంలో నిర్వర్తించాల్సిన భాధ్యతల గురించి స్పష్టంగా తెలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు జోనల్ స్థాయిలో నిర్వహించినటువంటి సాంఘీకశాస్త్ర ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రశంసా పత్రాల ప్రధానం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులకు సాంఘీకశాస్త్రంలో పట్టు సాధించాలనే పట్టుదల కల్గి ఉండాలని, విషయాలను సమగ్రంగా తెలుసువోడం, సమాజం పట్ల చక్కటి అవగాహన కల్గుతుందని తెలుపుతూ నేడు చాలా మంది అవగాహనలేమితో ఉండడం చాలా విచారకరమని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు అన్ని రకాలుగా అత్యుత్తమ భోదనతో పాటు శిక్షణ ఇప్పిస్తు విషయంలో పట్టు సాదించే విధంగా ప్రణాళికను రూపొందించి చక్కగా అమలుపరుస్తున్నామని చెప్పారు.ఏ పోటీ పరీక్షల్లో అయిన ఈ అంశం గురించి ప్రశ్నలు అడుగుతారని, ఈ అంశం ద్వారా విజయం పొందుతారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ అంశం యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని పాఠశాల స్థాయిలో చక్కటి శిక్షణను ఇస్తున్నామని, విజయమే లక్ష్యంగా ముందుకు పయనింపచేస్తున్నామని చెప్పారు.ఈ క్రమంలో గత నెలలో న్యూఢిల్లీకి చెందినటువంటి ప్రముఖ పోట పరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి జోనల్ స్థాయి అంతర్జాతీయ సాంఘీక శాస్త్రం ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి బొంగోని కార్తికేయ, 6వ తరగతి, బంగారు పతకం, హరి శ్రీహరిణి, 8వ తరగతి, బంగారు పతకం, యం. విష్ణుప్పంద్ర 8వ తరగతి, రజత పతకం, యం. హిమేశ్ చంద్ర, 9వ తరగతి, బంగారు పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు విజేతలకు అభినందనలు తెలియజేసి పుష్పగుచ్చాలతో పాటు ప్రశంసా పత్రాలను ప్రధానంచేసి భవిష్యత్ మరిన్ని ఘనవిజయాలను నమోదు చేసి పాఠశాలకు వన్నె తేవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## వివాహ వేడుకలకు హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు



**కొనరావుపేట: ఏప్రిల్.12(ప్రజాజ్యోతి):**మండలంలోని నిజాంబాద్ గ్రామంలో బీజేవైఎం ఐటీ సెల్ కన్వీనర్ లంబ వేణు మరియు పూజిత గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువు వధూవరులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీ రెడ్డబోయిన గోపి మరియు బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ గారు కౌశిక గారు సాయిరాజు గారు పల్లం అన్నపూర్ణ గారు చందుర్తి మండల అధ్యక్షులు మోకిలే విజయేందర్ గారు ప్రధాన కార్యదర్శి బైరగాని సురేష్ గౌడ్ గారు దుర్గం తిరుపతి గారు , బీజేవైఎం మండల అధ్యక్షుడు జితేందర్ గారు బీజేవైఎం మండల కార్యదర్శి జలంధర్ గారు మరియు బూతు అధ్యక్షులు, నాగుల మల్లేశం తాళ్లపల్లి విజయ్,గారు బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్ గారు కొంపల్లి రాజేందర్ గారు సురేష్ గారు సందేవేని రాజు గారు సిరిసిల్ల వంశి గారు మరియు అభి, విజయ్, సుమన్, శంకర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన బ్యాంకింగ్ ఉచిత శిక్షణ పరీక్షలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 11:** బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిక్షణ బ్యాంకింగ్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు గంట ముందే చేరుకున్నారు.జ్యోతిష్మతి ఇంజనీరింగ్కళాశాలలోఉదయ11నుండిమధ్యాహ్నం01:00గంటలవరకు ఆన్ లైన్ పరీక్షనిర్వహించారు.హాల్ టికెట్ తో పాటు గుర్తింపు కార్డు ఉంటేనే అభ్యర్థులను పరీక్ష రాసేందుకు అనుమతించారు.ఈ సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఉచిత శిక్షణ పరీక్షకు మొత్తం 67 మంది హాజరైనట్టు తెలిపారు.

## అంబేద్కర్ జయంతి ఏర్పట్ల పరిశీలనా



**రామగిరి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) :** డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 14 న రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయంతి వేడుకల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్. క్లబ్, అంబేద్కర్ విగ్రహం వద్ద చేస్తున్న ఏర్పాట్లను శనివారం రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి.సత్యనారాయణ. పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నిర్దేశించిన పనులను, ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ సంపత్ తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయండి

**-ఈ నెల 14న ఉస్మానియా యూనివర్సిటీలో**

**-జమ్మికుంట పట్టణంలోని జార్జి రెడ్డి కి ఘన నివాళులు**

**-పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్**

**జమ్మికుంట,ఏప్రిల్12 ( ప్రజాజ్యోతి ):**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యూ సంస్థాపకుడు, ఉస్మానియా అరుణ తార కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి సభలను జయప్రదం చేయాలని కోరుతూ పిడిఎస్ యూ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ పిలుపునిచ్చారు.. జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలికల వసతి గృహంలో విద్యార్థినీలతో కలిసి జార్జి రెడ్డి కి నివాళులర్పించారు...ఈ సందర్భంగా కూతాటి రాణా ప్రతాప్ మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాద గుండాల దాడిలో అమరత్వం చెందిన కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలన్నారు.కామ్రేడ్ జార్జి రెడ్డి సమాజంలో అందరికీ విద్య వైద్యం ఉపాధి రావాలని సమ సమాజం కావాలని కలలుగన్నారన్నారు.అందులో భాగంగానే ఉస్మానియా యూనివర్సిటీలో పేద విద్యార్థుల తరపున పోరాటం చేశారన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ పేరిట పోరాడారన్నారు.ఈవ్ టీజింగ్ ర్యాగింగ్, అమ్మాయిల పై




జరుగుతున్న లైంగిక వేధింపులు, యూనివర్సిటీలో అవినీతి వ్యతిరేకంగా పేద విద్యార్థుల తరఫున గొంతు ఎత్తారన్నారు. అతి కొద్ది కాలంలోనే పి డి ఎస్ యూనివర్సిటీ విద్యార్థుల మన్నలను పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కెంసారపు రవితేజ,జిల్లా నాయకులు కొయ్యడ బాబు, ఎండీ అస్లాం, శ్రీజ, అనుష, స్వప్న, రవళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు

**– భక్తులతో కిటకిటలాడిన ఆలయం -భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు**



**సుల్తానాబాద్,ఏప్రిల్ 12(, ప్రజా జ్యోతి):**
మండలంలోని చిన్న కాలువల లో గత నాలుగు రోజుల నుండి వైభవంగా జరుగుతున్న శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు శనివారం తో ముగిసాయి చిన్నకల్వల గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ మహామ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దేవాలయంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు మీద పండితులు ఘనంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలి రావడంతో మహమ్మాయి దేవి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహా పూర్ణాహుతి హెూమం, మహా మంత్రపుష్పం, నాకబలి, వసంతోత్సవం, నక్షత్రహారతి, త్రిశూలస్నానం, పల్లకిసేవ తదితర కార్యక్రమాలు వేద పండితులు మంత్రోచ్ఛరణాల నడుమ మేళ తాళాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో మహమ్మాయిదేవికి మహాపడి నైవేద్యం సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేపట్టారు. మహమ్మాయి దేవాలయ ఆవరణలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్ కుమార్ పటిష్టమైన ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తులు క్యూలైన్ లో మొక్కులు చెల్లించుకుని, మహమ్మాయిదేవికి ఓడిబియ్యం సమర్పించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తుల కు నిర్వాహకులు అన్నదాన మహా ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్సై శ్రావణ్ కుమార్ దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. బ్రహ్మోత్సవ కార్యక్రమంలో మహమ్మాయిదేవి నిర్వాహకులు దేవరకొండకృష్ణ మాచార్యులు,దేవరకొండరాధాకృష్ణమాచార్యులు,దేవరకొండశ్రీధ రాచార్యులు,ఈశ్వరచార్యులు, రాజబ్రహ్మాచా ర్యులు, చిన్నకల్వల మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్ లతోపాటు తాజా మాజీ ప్రజాప్రతి నిధులు అధికారులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# తెలంగాణలో తిరుగులేని శక్తి బీజేపీ పార్టీ

**-ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి.-బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి**

**ఇల్లందకుంట,ఏప్రిల్12( ప్రజాజ్యోతి**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామం లో బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్, బండి సాంబరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.బూత్ కమిటీ సమావేశం నిర్వహించి బిజెపి జెండాలతో కార్యకర్తలతో కలిసి ఊరేగింపు నిర్వహించారు. కుల పెద్ద మనుషుల ఇళ్లను సందర్శించి సమావేశం నిర్వహించారు. అంగన్వాడి సందర్శన హనుమాన్ దేవాలయం లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ గత 44 సంవత్సరాలుగా బిజెపిని నిలువరించాలని, అడ్డుకోవాలని చూసినా అనేక రాజకీయ



పార్టీలుకనుమరుగయ్యాయనితెలిపారు. బిజెపిని నిలువరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పగటి కలలు కంటుందన్నారు. అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీగా బిజెపికి ప్రపంచంలోనే రికార్డు ఉందన్నారు. ప్రజలకు బిజెపి పట్ల ఉన్న విశ్వాసంతోనే దేశంలోని 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఇంకో 6 భాగస్వామ్య ప్రభుత్వాలు (ఎన్డీఏ)లో కొనసాగు తున్నాయన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, అందుకే స్థానిక సంస్థలకు కూడా ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ వారోత్సవాల మండల కన్వీనర్ మట్ట పవన్ రెడ్డి, కనగర్తి ఇంచార్జి ఉప్పు దుర్గయ్య,ఉప్పుల శ్రీనివాస్, బండి సాంబరాజు, బండి రాజు, తదితరులు పాల్గొన్నారు..

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**చొప్పదండి, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి):**
పౌర్ణమి సందర్భంగా చొప్పదండి పట్టణంలోని సాయిబాబా మందిరంలో శనివారం ప్రత్యేక అభిషేకాలు,పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.ట్రస్టు సభ్యులు ఇకపై విశేషమైన రోజుల్లో వారి పేరుమీద గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. అందులో బాగంగా ఈరోజు మాడూరి శ్రీనివాస్-శ్రావణి , పెద్ది సత్యనారాయణ-కమల దంపతులు పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న, దూస రాము ,కొంజర్ల రవి,కొత్తపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే అన్ని ఫలాలు అనుభవిస్తున్నాం

**రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 12:**అంబేద్కర్ రాజ్యాంగ ఫలితంగా ఈరోజు అన్ని ఫలాలను అనుభవిస్తున్నామని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్న పల్లె గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని శనివారం రోజున ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు దేశ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు అనంతరం విద్యార్థులకు సుమారు 3000 విలువచేసే నోట్బుక్సులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

**- తిప్పారపు సంపత్**



**జమ్మికుంట, ఏప్రిల్12( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి చెందిన సముద్రాల శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ చైర్మెన్ తిప్పారపు సంపత్ శనివారం పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి వారి కుటుంబానికి తను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న - సదానందం, యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు చల్లూరి రాహుల్, వెంకటేశ్వరపల్లి మాజీ సర్పంచ్ బోయిని రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మాసాడి కిషన్ రావు, నాగారం వావిలాల కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్ పాల్గొన్నారు.

# ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూషన్ ను ప్రారంభించిన మండల విద్యాధికారి

## విద్యార్థుల భవిష్యత్తుకు పునాది కంప్యూటర్ పరిజ్ఞానం ముఖ్యం

**ధర్మపురి (ఏప్రిల్ 12)ప్రజా జ్యోతి :**
జగిత్యాల జిల్లా ధర్మపురి లో నూతనంగా ప్రారంభించబడిన ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూషన్ ను మండల విద్యాధికారి సీత మాలక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు.ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూట్ పాకాలరాజేష్ ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ ఇషా కంప్యూటర్ వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఏ ఐ టెక్నాలజీ తో కూడిన కంప్యూటర్ విద్య తో పాటు కూచిపూడి నాట్యము,స్పోకెన్ ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ క్లాసెస్ చాలా రకాల యాక్టివిటీస్ ని నూతనంగా ప్రారంభిస్తున్నామని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అనంతరము ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నట్లుగా తెలియజేశారు.ఈ అవకాశాన్ని చుట్టుప్రక్కల



గ్రామాలవిద్యార్థినివిద్యార్థులుఈ అవకాశాన్నియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేరళ స్కూలు కరస్పాండెంట్ శ్యాంసుందర్,నాగ శ్వేత, సి అర్ పి రాజ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్





**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి):**
శనివారం రోజు హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని ధరూర్ క్యాంపు కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అనంతరం హన్మాజీపేట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి జాతర ఆహ్వాన పత్రికను అందజేసిన హన్మాజీపేట మాజీ సర్పంచ్ దామోదర్,ఆలయ కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జన్మోత్సవా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ మాజీ కౌన్సిలర్ వొద్ది శ్రీలత,సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు గంగారెడ్డి,మాజీ సర్పంచ్ లు ప్రవీణ దామోదర్ ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# మార్కెట్ యార్డ్ వారి ఆధ్వర్యంలో అన్నదానం





**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణంలోని స్థానిక బీటుబజార్లో ఉన్న మార్కెట్ యార్డులో ఆడితి దారుల ఖరీదారుల ఆధ్వర్యంలో చిన్న హనుమాన్ జయంతి పురస్కరించుకొని రైతులు ఖరీదారులు పాల్గొని హనుమాన్ భక్తుల సమక్షంలో ఆంజనేయస్వామి హెూమమును నిర్వహించారు. ఈ హెూమం అనంతరము విచ్చేసినట్టు భక్తులకు,రైతులకు ప్రసాదంగా అన్నదానాన్ని నిర్వహించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 12,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణం పురాని పేట లో గల శివ పంచాయితీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ఆరుట్ల పూర్ణచంద్ర ఆచార్యులు వారి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ స్వామి వారికి ఘనంగా ఉత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా స్వామివారికి వసంతోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ వసంతోత్సవ వేడుకలను తిలకించడానికి పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని ఆనందోత్సవాల హర్ష ధ్వనులతో మారు మోగింది, అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి వేడుకలను కనులారా వీక్షించారు. ఈ వసంతోఉత్సవ వేడుకల అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు, ఈ ఉత్సవాలలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సేవకులు రమేష్, దేవన్న, బద్రి కళ్యాణ్, నలిని, వినీల, సురేష్, భవాని, సాగర్, నాగరాణి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.



# ఉషోదయ ఆధ్వర్యంలో అరటి పండ్లు మజ్జిగ ప్యాకెట్లు వితరణ

**రాయికల్ మండలం, అల్లీపూర్ గ్రామం, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ఉషోదయ యూత్ ఆధ్వర్యంలో కొండగట్టు పాదయాత్రకు వెళ్తున్న అంజన్న స్వాములకు ఉషోదయ యూత్ ఆధ్వర్యంలో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా అంజన్న స్వాములకు అరటిపండ్లు, మజ్జిగ ప్యాకెట్లు , వితరణ చేయడం జరిగింది. అంజన్న స్వాములు పాదయాత్ర చేసుకుంటూ శ్రీరామ జయరామ జయ జయ రామ నినాదాలతో పాదయాత్ర కొనసాగించడం జరుగుతుంది. కార్యక్రమంలో అనుమల్ల రాజ్ కుమార్ , రాజశేఖర్, అత్తినేని సురేష్, కర్నే రాకేష్ (జానీ) బొమ్మకంటి,ఉమేష్,సోమ శ్రీను గోగికర్ హారీష్, రేపాక రమేష్, జలంధర్, తదితరులు ఉషోదయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల

**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 12, ప్రజా జ్యోతి:**పట్టణం లోని శ్రీ గోల్ హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిఆరెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యా సాగర్ రావ్- సరోజన దంపతులు అనంతరం దేవాలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ 19వ,వార్డు ఇన్చార్జి న్యాయవాది ఆకుల ప్రవీణ్, బీమనతి సత్యం, భూమయ్య, చిన్నారెడ్డి, రామగిరి సత్యం, తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన దేవస్థాన పాలకవర్గం



**ధర్మపురి (ఏప్రిల్ 12)ప్రజా జ్యోతి :**
శనివారం రోజు హనుమాన్ జయంతి సందర్భంగా ధర్మపురి ఎమ్మెల్యే-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో జగిత్యాల జిల్లా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,పాలకవర్గం ఆధ్వర్యంలో దేవాలయం ముందు భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.

# సనాతన ధర్మ ధ్వజారోహణ ఆవిష్కరణ

**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి):** శనివారం రోజున హనుమాన్ జయంతి పురస్కరించుకొని స్థానిక ధరూర్ క్యాంప్ కోదండ రామాలయం దగ్గర సనాతన ధర్మ ధ్వజారోహణ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జుంబర్తి రాజ్ కుమార్, ఒద్దినేని రామ్మోహన్ వేముల సంతోష్, సిరికొండ శ్రీనివాస్, రాము, పులి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా కొండగట్టు దేవస్థానంలో కలెక్టర్ పర్యటన

**జగిత్యా టౌన్,ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి):** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ తీవ్రమైన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అర్ధరాత్రి వరకు ఆలయంలో ఉండి స్వయంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర సేవల సమీకరణను సమీక్షించారు. కలెక్టర్ పోలీస్ శాఖ, రవాణా, వైద్యం తదితర సంబంధిత విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించి, వాటి సమన్వయంతో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. మాల విరమణ, దర్శనం తదితర కార్యక్రమాలు భక్తులకు అంతరాయం లేకుండా సాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ లో ఇబ్బందులు తలెత్తకుండా, రాకపోకలు సులభతరం అయ్యేలా ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. అనుకోని సంఘటనలకు ఆస్కారం లేకుండా రాత్రి వేళల్లో కూడా పోలీసు బలగాలు, సిబ్బంది పూర్తిస్థాయిలో మోహరించాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం అన్ని విభాగాల యంత్రాంగాన్ని సిద్ధంగాని ఆదేశించారు. భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలు, భక్తుల సౌకర్యాలు గురించి కలెక్టర్ స్వయంగా భక్తులతో మట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు ప్రజలభద్ర అత్యంతప్రాధాన్యమని, అన్ని శాఖలమన్వయంతో హనుమాన్ జయంతి ఉత్సవాలు శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.







# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

**ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి:ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ**

**గోదావరిఖని (ప్రజాజ్యోతి), ఎప్రిల్ 11:** గోదావరిఖని చౌరస్తా లొ ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక 20ఏప్రిల్, 2025 నా నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ లు ముడిమడుగుల మల్లన్న, మాట్లాడుతూఅడవులలోని కొల్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం,, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుకవ మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు. భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుంది. ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సి ఎల్ సి ,రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ యం ఎల్ ఏ ,కూనంనేని సంబశివరావు, సి ఎల్ సి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ యం ఎల్ ఏ గుమ్మడి నర్సయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి పాల్గొంటారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి ప్రధాన కార్యదర్శి . రాజన్న ఆదివాసి హక్కుల పోరాట సాధన కమిటీ కన్వీనర్ ముని మడుగుల. మల్లన్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీపతి రాజగోపాల్, ఐ ఎఫ్ టి యు. రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్. విరసం నాయకులు , బాలసాని రాజన్న, పిట్టల వెంకటి మాల సంఘం గౌరవ అధ్యక్షులు, సంబోధి మల్లయ్య కే నరసయ్య యు. కొమురయ్య. ఎన్. నరేష్. జి వెంకటేశ్వర్లు. లింగన్న. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం. రాయపోచం తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ శోభయాత్ర బందోబస్తును పరిశీలించిన సీపీ

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 12,ప్రజాజ్యోతి:** హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం నగరంలో నిర్వహించే వీర హనుమాన్ విజయయాత్ర ర్యాలీ కొరకు కేటాయించిన బందోబస్తును కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు,భద్ధతా చర్యల్లో భాగంగా ర్యాలీ కొరకు కేటాయించబడిన పోలీసు కమాండ్ కంట్రోల్ బస్సులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వాటి పని తీరును పరిశీలించారు,





# డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలకు విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ - 12:** ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఏప్రిల్ 14న ఉదయం గం.10-30 లకు బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



# జమ్మికుంట లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర




**జమ్మికుంట,ఏప్రిల్12( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిదిలోని జమ్మికుంట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో 9,10, 11 వార్డులలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించబడింది. అంబెద్కర్ చౌరస్తాలో అంబెద్కర్ కి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాకాంగ్రెస్ పార్టీ బ్లాక్-బి అధ్యక్షులు మోలుగూరి సదయ్య హాజరై మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ రాష్ట్రాన్ని పాలించి అప్పుల పాలు చేస్తే,పదేళ్లు పాలించిన బీజేపీ గాంధీజీ ఆశయాలను తుంగలో తొక్కి,రాజ్యాంగ రచయిత అంబేద్కర్ ను అవమాన పరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గూడెపు సారంగపాని,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజి సర్పంచ్ పొనగంటి మల్లయ్య, టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రేణుక-శివకుమార్,మండల యూత్ అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, మాజి కౌన్సెలర్ పొనగంటి రామ్, బిట్ల మోహన్,సాయిని రవి, నాగేందర్, పొనగంటి రవి, పాల్గొన్నారు.

# జ్ఞానసరస్వతి ఆలయం లో పౌర్ణమి ప్రత్యేక పూజలు



**చొప్పదండి, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 9 గంటలకు జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శక్తిపీఠమైన లక్ష్మి దేవి సరస్వతి దేవి లలితాదేవిల ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు అయినారు. మధ్యాహ్నం పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని కొనియాడుతూ అత్యంత భక్తిశ్రద్ధల మధ్య పల్లకిసేవ నిర్వహించగా అశేషభక్తులు అమ్మవారి నామస్మరణ లో నిమగ్నమై ఆటపాటలతో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం ఉంజాల్ సేవ నిర్వహించగా భక్తులు కన్నుల విందుగా వీక్షించి తరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవలను అందించారు.

# ఇల్లందకుంట జాతరలో భక్తుల కోసం చలివేంద్రం ఏర్పాటు

**5ఏళ్ళు గా నిర్వహిస్తున్న బాల్య మిత్రుల సేవాసమితి**



**ఇల్లందకుంట,ఏప్రిల్12( ప్రజాజ్యోతి ):** అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భక్తులకు వేసవిలో త్రాగునీరు ఇబ్బంది ఏర్పడకుండా ఉండేందుకు జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పదో తరగతి 1983- 84 బ్యాచ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.. జెడ్పి మాజీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ప్రారంభించారు. జెడ్పి మాజీ చైర్పర్సన్ కనుమల విజయ మాట్లాడుతూ 1983- 84 10వ తరగతి జెడ్పి హెచ్ఎస్ బాలుర పాఠశాల జమ్మికుంట బాల్యమిత్రులు కరోనా సమయం నుంచి సామాజిక సేవలో పాల్గొం టున్నారని గత ఐదు సంవత్సరాలుగా ఇల్లంతకుంట సీతారాముల బ్రహ్మోత్సవాలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ రామారావు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నాలుగు రోజులపాటు భక్తులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్న బాల్య మిత్రుల సేవా సమితి చేయూ తను అభినందించారు. బాల్య మిత్రుల సేవా సమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం పదవ తరగతి చదువుకున్న మిత్రులమంతా బాల్య మిత్రుల సేవాసమితి ఏర్పాటు చేసుకొని గత ఐదు సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని ఈ క్రమంలో ఇల్లంద కుంట రామాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేలాది భక్తులకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. బాల్య మిత్రుల చేతతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తమకు మొదటి నుంచి సహకరిస్తున్న జెడ్పి మాజీ చైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలిపారు.. చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కే సుధాకర్, ఆలయ కమిటీ ధర్మకర్తలు బాల్య మిత్రుల సేవాసమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి మంద వెంక రెడ్డి కోశాధికారి డి. సంపత్, బాల్యమితుల సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తుంది నరేంద్ర మోడీ

**రేషన్ షాపుల్లో నరేంద్ర మోడీ ఫ్లెక్సీలు పెట్టాలి**

**మాజీ ఎంపిటిసి బిజెపి పార్టీ జిల్లా నాయకుడు గూడెపు జనార్దన్ రెడ్డి డిమాండ్**




**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 12:** రేషన్ బియ్యం ఉచితంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇస్తుందని రేషన్ షాపుల వద్ద నరేంద్ర మోడీ ఫ్లెక్సీలను పెట్టాలని మీర్జంపేట్ మాజీ ఎంపిటిసి బిజెపి పార్టీ జిల్లా నాయకుడు గూడెం జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గాం చలో బస్తి ఛలో శనివారం రోజున నిర్వహించారు రేషన్ షాపులు అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు రేషన్ షాపుల్లో నరేంద్ర మోడీ ఫ్లెక్సీలను పెట్టారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముల్కోజ్ వెంకటేశ్వర్లు చల్ల చంద్రమౌళి ఎండిరఫీ కూసరాజు గుడ్ల నరేష్ గుడిపాటి మనోహర్ రెడ్డి జంగా కిరణ్ రెడ్డి తిరుపతిరెడ్డి వడ్ల మహేందర్ కోటగిరి రమేష్ ఆరెల్లి ప్రదీప్ డాక్టర్ లక్ష్మణ్ డాక్టర్ వేణు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మొదలైన దళారుల దందా
# ప్రభుత్వం వద్ద కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలి

**సిపిఐ పార్టీ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి):** తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో రోడ్లపైనే ఆరబోసి అమ్ముకుంటున్న వడ్లను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించినకామ్రేడ్ బోయిని తిరుపతిఅనంతరం తిరుపతి మాట్లాడుతూ మండలంలో వరి కోతలు మొదలయినాయని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఐకెపి, డీసీఎంస్, పిఎసిఎస్, సెంటర్లు మొదలు కాకపోవడంతో రోడ్లపైనే రైతులు వడ్లను ఆరబోసి ప్రవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారన్నారు. ఇదే అదునుగా భావించి దళారులు రైతుల వద్ద నుండి ప్రభుత్వ రేటు కన్నా రెండు నుంచి మూడు వందలు తక్కువకు కొనుగోలు చేస్తున్నారన్నారు.అలాగే తూకం లో కూడా మూడు కిలోల వరకు ఎక్కువ దండుకొన్నున్నారని,తూకంలో డబ్బులు విషయంలో రెండు రకాలుగా రైతు నష్టపోవాల్సి వస్తుందన్నారు. కావున ప్రభుత్వం జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి దళారుల దోపిడిని అరికట్టి రైతులను కాపాడాలని సిపిఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి ముత్త స్వామి, సీనియర్ నాయకులు గుంటి అయిలయ్య, ముత్త మల్లయ్య, శ్రీశైలం, కొమురయ్య, తిరుపతి, మేకల శ్రీనివాస్, గట్టయ్య, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# గావ్ చలో బస్తి చలో


**కోనరావుపేట: ఏప్రిల్.12(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ చేస్తున్నటువంటి పనులు తెలియజేయడ0 కొరకే గావ్ చలో బస్తి చలో కార్యక్రమం నిర్వహించారని కొనరావుపేట మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ అన్నారు మండల కేంద్రంలోని రామన్నపేట గ్రామంలో పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగింది అలాగే భారతీయ జనతా పార్టీ జెండాలు పట్టుకొని ఊరేగింపుగా వెళ్లడం జరిగింది అనంతరం గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం విజయవంతం చేయడానికి మొదటిసారిగా విచ్చేసిన మహిళా మోర్చా అధ్యక్షురాలు గారికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొనరావుపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్ భూత్ అధ్యక్షులు సుధా గోని సాయి కృష్ణ ఉపాధ్యక్షులు గుడిసె మల్లయ్య బుర్ర ఆంజనేయులు కర్ణాకర్ రెడ్డి ఆంజనేయులు సుధాకర్ రాజేశం మహిళా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.







# ఆంజనేయ స్వామి విగ్రహానికిమకర తోరణం అందజేత



**కోనరావుపేట:ఏప్రిల్.12(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని నిమ్మపల్లి గ్రామంలో గల శ్రీ ఆంజనేయస్వామి జయంతి పురస్కరించుకొని గ్రామానికి చెందిన పబ్బ ఆంజనేయులు గుప్తా తన సొంత డబ్బులతో 50,000 రూపాయల విలువగల మకర తోరణం ఆంజనేయ స్వామికి సమర్పించారు

# అయ్యప్ప స్వామి దేవాలయంలో వంటశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన



**సుల్తానాబాద్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నీరుకుల్ల రోడ్డులో శనివారం ఉదయం అయ్యప్ప స్వామి గుడి వెనుక ఉన్న ఆవరణలో వంటశాల భవన నిర్మాణం కొరకై శంకుస్థాపన(భూమి పూజ) చేయడం జరిగింది.ఇట్టి భవన నిర్మాణానికి డాక్టర్ మాజీ జెడ్పిటిసి అయిల రమేష్ కుమార్ అక్క-బావ లు నల్ల సరస్వతి స్వర్గీయ బాలయ్య రిటైర్డ్ డిఎస్పి కుమారుడు నల్ల సతీష్(ఈశ్వర్)-మణి దంపతులు యూఎస్ఏ ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భవన నిర్మాణ దాతలను దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఆలయ వ్యవస్థాపక చైర్మన్ శనిగరపు శంకరయ్య, ఆలయ నిర్మాణ దాత అల్లం సత్యనారాయణ-భాగ్యలక్ష్మి, అధ్యక్షులు అబ్బు బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులు మాటేటి శ్రీనివాస్, నాగుల కుమారస్వామి, ఆరెపల్లి రత్నం, టి.కే. తిరుపతి, లెక్కల గంగాధర్, చేపూరి రవీందర్, నల్లవెల్లి సతీష్, గరిగే శ్రీనివాస్, టి.కే.రాజు, ఎల్లె రాజు, పురోహితులు సద్దనపు రవీందర్ ఆచార్యులు మరియు దాతలు అయిల రమేష్ కుమార్, నల్ల మధు-శ్వేత దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం

**దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిన బిజెపి....**

**కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంది.**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి,**

**సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి)



భారతీయ జనతా పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం , 44 ఏళ్ల కఠోర శ్రమ , పోరాటం, త్యాగాల తో నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా పార్టీ అవతరించి, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించు కుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్లో గావ్ చలో / బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలుగునూరు లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో , జెండా గద్దె వద్ద డివిజన్ బిజెపి శ్రేణులు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి, అలుగునూరు- 2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఇటీవల బీజేపీని అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్లో ఆయన బిజెపి చేతిలో ఓడిపోయారన్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని, సొంత జిల్లా మహబూబ్ నగర్ లో పార్లమెంటు స్థానాన్ని బీజేపీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కూడా బిజెపి కైవసం చేసుకుందనే విషయాలు మరిచిపోయి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని . విమర్శించారు . 2 కేంద్ర మంత్రులు, 8ఎంపీలు , 8 ఎమ్మెల్యేలు , ముగ్గురు ఎమ్మెల్సీల బలంతో సత్తా చాటి చెప్పే విధంగా, ప్రజా ఆశీస్సులతో అన్నింట విజయం సాధించే దిశలో అడుగులు వేస్తున్న బిజెపిని, అడుగుపెట్టనీ యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగల్బాలు పలుకుతు, పగటి కలలుకంటున్నారని ఘాటుగా విమర్శించారు. బీజేపీ బ్రిటిష్ వారికన్నా ప్రమాదకరమని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం దేశ ప్రజల ను అవమానించడమే %శ్రీ%నన్నారు. దేశం మొత్తా నికి మూడు పర్యాయాలు బీజేపీని అధికారంలోకి తీసుకురావడం నేటి రాజకీయ పరిస్థితుల్లో మామూలు విషయం కాదని , బిజెపి పట్ల అన్ని వర్గాల ప్రజలకు ఉన్న నమ్మకం విశ్వాసం , ఆదరణ తో నే ఇది సాధ్యమైందన్నారు . నేషన్ ఫస్ట్ మంత్రంతో దేశం కోసమే అంకితమైన బిజెపి పార్టీని బ్రిటిషర్ల కంటే ప్రమాదమని రేవంత్ రెడ్డి మాట్లాడడానికి కొంచమైనా సిగ్గుండాలన్నారు . 60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పాలనలో, 2014 నుండి దేశాన్ని నడిపిస్తున్న ప్రధాన మోడీ పాలన మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైందన్నారు. అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు . ప్రస్తుతం బీజేపీ దేశాన్ని కాంగ్రెస్ వలయం నుండి విముక్తం చేయాలని సంకల్పించిందన్నారు. బిజెపిని అడుగుపెట్టనీయమన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు దీటుగానే బిజెపి గట్టి సమాధానం చెబుతుందని , కాంగ్రెస్ ముక్త్ భారత్, కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ కోసం బిజెపి నిరంతర పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణలో బిజెపి యాడుందన్న గత ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్రస్ నేడు గల్లంతయిందన్నారు. బిజెపి గురించి అడ్డగోలుగా మాట్లాడే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని, ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణలో ఇక కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయవద్దనే ఆలోచనకు ప్రజలు వచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో అలుగునూరు 133 ,134 బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, చిందం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**పంటకాలం పూర్తయ్యే వరకు సాగునీరు అందించాం**

**తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు**

**చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి)

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, యాసంగి పంట కాలానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించామని, తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు మండల కేంద్రంలో, గంగాధర మండలం కురిక్యాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో 72 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే శ్రీపాద సాగర్, ఎస్ ఆర్ ఎస్ పి, కడెం వంటి ప్రాజెక్టులకు రూపకల్పన జరిగిందని అన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు వరద కాలువ, కాకతీయ కాలువల ద్వారా సమృద్ధిగా సాగునీరు వస్తోందని తెలిపారు. చెప్పిన విధంగానే రెండు లక్షల రైతుల రుణమాఫీ, సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి కట్టింగులు లేకుండా కొనుగోలుకు ఆదేశించినట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా నిరంతరం సాగునీరు అందించి ఒక్క గుంట భూమి కూడా ఎండిపోకుండా చూశామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గాన్ని ఇరిగేషన్ హబ్ గా మారుస్తామని, కోనసీమను తలపించే విధంగా చేస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు నీడ, త్రాగునీరు వంటి సౌకర్యాలను కల్పించాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలీన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోళ్లలో కట్టింగ్, కోతలు లేకుండా చూడాలని అన్నారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం సొమ్ము వచ్చేలా వెంట వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బీర్ల వెంకటేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మనపల్లి తిరుమల తిరుపతి, ఎంపీడీవోలు ఎమ్మార్వోలు, సింగిల్ విండో చైర్మన్లు పాల్గొన్నారు.

## అపర అయోధ్యలో అట్ట హాసంగా... (మొదటిపేజీ తరువాయి)





వీటితో పాటు కొందరు భక్తులు మేకపోతుల బండ్లను చిన్నగా తయారు చేసి బండ్ల జాతరకు తీసుకొని వచ్చి మొక్కు చెల్లించారు. జాతరలో ఏనుగు బండ్లు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**సూర్య రథోత్సవం పై సీతారామచంద్రస్వామి దర్శనం :**

అపర అయోధ్య శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి సూర్య రథోత్సవం పైకి మేళ తాళాల మధ్య వేద పండితుల మంత్రోచ్చారణ లతో పల్లకి సేవలో వైభవోపేతంగా బయలుదేరి సూర్య రథోత్సవం పై కొలువదీరి భక్తులకు దర్శనమిచ్చారు.. గండ దీపాల మొక్కులు చెల్లించిన భక్తులు ప్రధాన గర్భాలయంలో స్వామి వారిని దర్శించుకుని అనంతరం సూర్య రథోత్సవం పై కొలువితీరిన శ్రీ సీతారామచంద్రస్వామి దర్శించుకుని తరించారు.. రాత్రి 12 గంటల వరకు భక్తులకు సూర్యరథోత్సవం పై దర్శనం చేసుకున్నారు..

**పోలీసు భారీ బందోబస్తు:**

బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఆదేశాల మేరకు జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజకుమార్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది తో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు..ఇతర శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నారు.

